

19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 6 నవంబర్ 2025

పేజీలు 8


## బీసీలకు ఆదరణ 3.0తో

# ఆధునిక పరికరాలు




- చైర్మన్లు, డైరెక్టర్ల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం
- ప్రభుత్వ పథకాలను చైర్మన్లు, డైరెక్టర్లు ప్రజలకు చేరువ చేయాలి
- మూడో రోజు వివిధ కార్పొరేషన్స్ పాలక మండళ్లతో మంత్రి భేటీ
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** బీసీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ఎస్.సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లు అందించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆదరణ 3.0 పథకాన్ని అమలు చేసేలా కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పాలనలో పెద్ద పీట వేస్తుందని అందుకే వారికి అనేక కార్పొరేషన్స్ పదవులను అందివ్వడం జరిగిందన్నారు. కుల, చేతివృత్తులు వారికి ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి కల్పన కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత రెండు రోజులుగా ఈ వర్క్ షాపులో 17 మంది చైర్మన్లు, డైరెక్టర్లతో సమావేశం కావడం జరిగిందని, వారి నుంచి అనేక విషయాలు తెలుసుకున్నామన్నారు. కార్పొరేషన్ చైర్మన్ల గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించేలా ప్రాధాన్యతనిచ్చారన్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్.టీ. రామారావు, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో బీసీ కులాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్న విషయాన్ని మరచిపోకూడదన్నారు. నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఉచితంగా కోచింగ్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల మిగతా 7లో



## ఎన్‌హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనల్లో

# మార్పులు అవసరం

- ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమం
- ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి.లక్ష్మీశ, డి.కె.బాలాజీ
- ఎన్‌హెచ్ 16తో ఎన్‌హెచ్ 65ను అనుసంధానించండి
- ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, గద్దె రామ్మోహన్, వర్ల కుమార్ రాజా 7



## సముద్ర స్నానాలు చేసే భక్తులకు..

# అన్ని సౌకర్యాలు కల్పించాం...

మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 2లో

## పరామర్శ పేరుతో రైతులపై దండయాత్రకు వెళ్ళాడు ఎమ్మెల్యే జగన్



• 2లో..

# సముద్ర స్నానములు చేసే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాం..







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్ లో శ్రీపాండురంగ స్వామి దేవస్థానంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం తెల్లవారుజామున 5 గంటలకే మంత్రివర్యులు మంగినపూడి బీచ్ లో ప్రముఖ వేద పండితులు విష్ణుబొట్ల సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలోబిసముద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచమ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కాగడాతో సముద్ర దీపం వెలిగించి, పసుపు, కుంకుమ పూలు, హారతులతో సముద్రునికి స్వాగతం పలికారు. స్వయంగా మంత్రి భక్తులందరితో కలిసి పవిత్ర సముద్ర స్నానమాచరించి స్నాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మంత్రివ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కార్తీక మాసం భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఎంతో పవిత్రమైన మాసమన్నారు. కార్తీక మాసంలో భక్తులందరూ ఉపవాసాలు, దీపారాధనలు చేయడం ఆనవాయితీ అన్నారు. కార్తీక పౌర్ణమికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆ రోజున నోములు నోచుకోవడం, నది, సముద్ర స్నానాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వచ్చి వారి సాంప్రదాయం ప్రకారం సముద్రతీరంలో దీపారాధన చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దాంట్లో భాగంగానే మంగినపూడి బీచ్ లో లక్షలాది మంది భక్తులు పౌర్ణమి రోజున స్నానమాచరించడం ఆనవాయితీగా వస్తున్న సంస్కృతి అన్నారు. దానికి తోడుగా కాశీలో గంగానది తీరంలో గంగా హారతి కార్యక్రమం ప్రతిరోజు జరుపుతారని, అదేవిధంగా మంగినపూడి బీచ్ లో కూడా సముద్ర హారతిని పవిత్రమైన పౌర్ణమి రోజున ఏర్పాటు చేశామన్నారు. రుత్వికులు చాలా సాంప్రదాయాలతో,నియమనిష్టలతో సముద్రునికి హారతి ఇచ్చి దీపాన్ని వెలిగించి సముద్ర స్నానాలు ప్రారంభించుకున్నామన్నారు. ఒక చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సూర్య చంద్రులు సముద్రానికి ఒక ప్రత్యేక కార్యక్రమం చాలా అద్భుతంగా ఉందన్నారు. పెద్ద ఎత్తున భక్తులు మంగినపూడి బీచ్ కు వచ్చారన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ ఇలాంటి కార్యక్రమాలను చేయడం ద్వారా ప్రజల్లో ఒక నూతన ఉత్తేజానికి శ్రీకారం చుట్టినట్లు అవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి టూరిజాన్ని మన సంస్కృతి ప్రతిబింబిస్తూ ఉత్సాహపరిచే విధంగా ఆహ్లాదక రమైన వాతావరణాన్ని సృష్టించే విధంగా తీసుకుంటున్నారన్నారు. మచిలీప ట్నంలో శ్రీ పాండురంగ స్వామి ఉత్సవాలను కార్తీకమాసంలో గత అక్టోబర్ నెల 30వ తేదీ నుండి మొదలయ్యాయన్నారు. రథోత్సవము, తెప్పోత్సవము అంగరంగ వైభవంగా జరుపుకున్నామన్నారు. ఈ ఉత్సవాలకు, బీచ్కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని, పోలీస్ సిబ్బంది రాకపోకలను నియంత్రించడం, వివిధ ప్రభుత్వ శాఖల విభాగాలను భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటు చేశామన్నారు ముఖ్యంగా చిన్నపిల్లలకు వేడివేడి పాలు ఇవ్వడంతో పాటు వారు తప్పిపోకుండా వారి చేతులకు ట్యాగులు తగిలించే ఏర్పాట్లు చేశామన్నారు.వచ్చిన భక్తులకు దేవాదాయ శాఖ ద్వారా ప్రముఖ దేవాలయాల నుండి పులిహోర ప్రసాదాలను పంపిణీ చేస్తున్నామన్నారు. చెత్తాచెదారాలు లేకుండా పారిశుధ్యం నిర్వహణ, మహిళలకు బట్టలు మార్చుకునే ప్రత్యేక గదులు, మరుగుదొడ్లు, 3 లక్షల మంచినీటి ప్యాకెట్లను ఏర్పాటు చేశామన్నారు.

ఎంతమంది భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు సజావుగా చేశామన్నారు.గుంటూరు హైదరాబాదు తదితర దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు కూడా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా అధికారులు అందరికీ అభినందనలతో పాటు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. తదుపరి మంత్రివర్యులు టపాకుల తుపాకితో గాలిలో పేల్చి బాణాసంచాను కాల్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి బీచ్ ఒడ్డున ఉన్న భక్తులతో బాగున్నారా అంటూ కాసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలను, ఎక్కడి నుండి వచ్చారని, ఏర్పాట్లు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సముద్ర తీరాన ఉన్న శివలింగానికి మంత్రివర్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మంత్రివర్యులు ఐసిడిఎస్ విభాగాన్ని సందర్శించి అక్కడ చిన్న పిల్లలకు వేడివేడి పాలు అందజేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విభాగంలో మంత్రివర్యులు పులిహోర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి తాను కూడా స్వీకరించారు. తదనంతరం శ్రీ దత్త రామేశ్వరాలయం సందర్శించి శ్రీ నగరేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులతో

కిటకిటలాడిన బీచ్, రామేశ్వరాలయం:మంగినపూడి బీచ్, శ్రీ దత్త రామేశ్వరాలయం బుధవారం తెల్లవారుజామున నుండే భక్తజన సందోహంతో కిటకిటలాడాయి.తెల్లవారి నుంచి భక్తి గీతాలు, ఓం నమ:శ్శివాయ నామస్మరణతో ప్రాంగణమంతా మారుమోగాయి. చీకటిలో కూడా స్పష్టంగా కనిపించే విధంగా జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఫ్లడ్లైట్లు, వాచ్ టవర్లు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసింది.సముద్రం లోపలికి వెళ్లకుండా ప్రమాదాల నివారణకు గుంజలు పాతి భారీకేడ్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు.

ఎస్డీఆర్ ఎఫ్ దళాలు లైఫ్ బాయ్ లతో సిద్ధంగా ఉండి విధులు నిర్వహించాయి. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు భక్తులకు జాగ్రత్తలు పాటించాలని తెలియజేస్తూ అప్రమత్తం చేశారు. భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లు, ముఖ్యంగా మహిళల కోసం దుస్తులు మార్చుకొను గదులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే వెంటనే భక్తులను కాపాడేందుకు గజ ఈతగాళ్లను, పడవలు, లైవ్ బాయిలు, లైఫ్ జాకెట్లతో సిద్ధంగా ఉంచారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా 5 మంది వేదపండితులతో మంత్రోచ్ఛారణల మధ్య సముద్రునికి హారతి నిర్వహించారు. సముద్ర హారతిని దర్శించుకుని భక్తులు ఎంతగానో భక్తిపారవశ్యం పొందారు. సముద్రుడు కరుణాసాగరుడుగా భక్తుల యెడల కరుణ చూపి కాపాడాలని కోరుతూ పండితులు ఆరాధించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ దేవస్థానాలు నుంచి తీసుకుని వచ్చిన పులిహోర ప్రసాదాన్ని భక్తులందరికీ పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు వేడివేడి పాలు అందించడంతోపాటు వారు తప్పిపోకుండా చేతులకు ట్యాగులు వేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మంచినీటి ప్యాకెట్లను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వివి నాయుడు, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, డి.ఎస్.పి. సిహెచ్ రాజా,తహసిల్దారు నాగభూషణం, ఎంపీడీవో వెంకటేష్, అర్బన్ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, మెరైన్ ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తదితర అధికారులు అనధికారులు విరివిగా భక్తులు పాల్గొన్నారు.

# పరామర్శ పేరుతో రైతులపై దండయాత్రకు వెళ్ళాడు ఎమ్మెల్యే జగన్

**సీఎం చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చేంత సీన్ జగన్‌కి లేదు**

**చంద్రబాబు కుటుంబం రైతు కుటుంబం**

**జగన్ కుటుంబం మైనింగ్ కుటుంబం...రైతు కుటుంబం కాదు**

**మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న**



**విజయవాడ మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాలో రైతుల పరామర్శకు అంటూ వెళ్లి పూలవర్షం కురిపించుకున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి... ఎవరైనా చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లినా కూడా ఇలాగే పూలు వేయించుకుంటాడంటూ మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న ఎద్దేవా చేశారు. రైతులు ఓట్లు వేయలేదన్న అక్కసుతో పరామర్శ పేరుతో జగన్ మోహన్ రెడ్డి రైతులపై కి దండయాత్ర లాగా వెళ్లాడని మండిపడ్డారు. రైతులపై ప్రేమ, సానుభూతి వుంటే కట్టమీద పోలాలు వున్న ప్రాంతంలో జగన్ పర్యటించాలి. కానీ జగన్ ఏ పోలంలోకి దిగి రైతులను పరామర్శించలేదన్నారు. కృష్ణాజిల్లాలో ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రైతుల పరామర్శ పేరుతో చేపట్టిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పై చేసిన విమర్శలను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న బుధవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ సీఎం చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చేంత సీన్ ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డికి లేదన్నారు. వై.ఎస్.జగన్ కుటుంబం మైనింగ్ కుటుంబం..ఫ్యాక్షన్ కుటుంబం, కాబట్టి రైతు సమస్యల గురించి ఏమి తెలియదన్నారు. అందుకే జగన్ తన పాలనలో మూడేళ్ల పాటు ఫసల్ భీమా యోజనకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సొమ్మును చెల్లించలేదని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తో సమన్వయం చేసుకుంటూ డబ్బులు చెల్లించి 92 శాతం మంది రైతులకు భీమా అందేలా చూడటం జరిగిందన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ఫసల్ భీమా యోజనకు రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించ లేదని మాట్లాడటం విడ్డూరంగా వుందన్నారు. అలాగే ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే...15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పటం జగన్ అబద్ధాలకు పరాకాష్ట అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతులను పోలాల్లోకి దిగి పరామర్శించారని, వై.ఎస్. జగన్ మాత్రం ప్రధాన మార్గం నుంచి ప్రయాణిస్తూనే రైతులను పరామర్శిస్తాడన్నారు. రైతులను పరామర్శించటానికి వెళ్లిన అంత మందీ మార్భలం ఎందుకు అంటూ ప్రశ్నించారు. రైతుల పరామర్శకు వెళ్లే నాయకులు కార్లు,బైక్ లు, పెయిడ్ ఆర్టిస్టులతో ర్యాలీగా చేయటం అవసరమా అంటూ నిలదీశారు. తుఫాన్ కారణంగా పంట నష్టపోయి బాధల్లో వున్న రైతులను అవహేళన చేసేందుకే అన్నట్లు రైతుల పరామర్శ పేరుతో దండయాత్ర కార్యక్రమానికి రూపకల్పన చేశాడన్నారు. తుఫాన్ రావటానికి వారం రోజుల ముందే బెంగుళూరు పారిపోయి, తుఫాన్ తగ్గిన వారం తర్వాత రాష్ట్రానికి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి రైతులను పరామర్శించే హక్కు నైతికంగా కోల్పోయారన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తుఫాన్ సమయంలో రాత్రింబవళ్లు ప్రజల కోసం పనిచేశారని తెలిపారు. సీఎంగా వున్న సమయంలో ఒకసారి పొలంలోకి దిగని ఎమ్మెల్యే జగన్ బురద లేని చోట మట్టి అంటకుండా పర్యటన బాగా చేశాడన్నారు. జగన్ ఎన్ని డ్రామాలు ఆడిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబు ను విమర్శించినంత మాత్రాన ఆయన ఛరిష్మాకు ఎలాంటి భంగం వాటిల్లదన్నారు. జగన్ మోహన్ రెడ్డి దండయాత్రలను మానుకొని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు. ప్రకృతి విపత్తులను ఆపటం ఎవరికీ సాధ్యం కాదని, సీఎం చంద్రబాబు నాయుడు లెటెస్ట్ టెక్నాలజీ సాయంతో ఎక్కువ మోతాదులో నష్టం లేకుండా నివారణ చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలందర్నీ ముందుగానే అప్రమత్తం చేయటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ సమయంలో సమర్ధవంతంగా పనిచేసిందని, ప్రభుత్వం చర్యలను ప్రజలంతా హర్షిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే జగన్‌కు ఎలాంటి మంచి కనిపించదని, అబద్ధాలు, అసత్యాలు తో మోసాలు చేయడమే జగన్‌కు తెలిసిన విద్య అన్నారు. విజయవాడ వరదల సమయంలో ఇస్తానని ప్రకటించిన కోటీ రూపాయాలు ఎవరికి ఇచ్చాడో సమాధానం చెప్పాలంటూ ప్రశ్నించారు. దేశంలోనే అత్యధిక సంపన్నుడిగా వై.ఎస్.జగన్ రెడ్డి తన అఫిడవిట్ లో పేర్కొన్న జగన్ రెడ్డి కోటి రూపాయలు ఎందుకు ఇవ్వలేకపోతున్నాడో అర్ధం కావటం లేదన్నారు. ప్రజల సమస్యలపై పోరాడటమే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు. సీఎం చంద్రబాబు ఒక పడి లేచిన కేరటమన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేసిన సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా బయటికి వచ్చారని, జగన్ 42 వేల కోట్లు దోచుకోని జైలుకు వెళ్లాడన్నారు. చంద్రబాబు ను జగన్ తండ్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కూడా ఇబ్బందులు పెట్టాలని ఎంక్వైయిరీలు వేసినా ఉపయోగం లేకుండా పోయాయన్నారు.. సీఎం చంద్రబాబు ఒక ఆకాశం లాంటి వారని, ఆయన పై బురద జల్లాలని చూస్తే ఆ బురద వారి ముఖంపైనే పడుతుందన్నారు. ఎమ్మెల్యే జగన్ ఇలా ఇష్టం వచ్చిన రీతాలో మాట్లాడితే ప్రజలు ఈసారి ఇప్పుడిచ్చిన ఆ 11 సీట్లు లాక్కుంటారని హెచ్చరించారు.

# చెరువు బజార్ రోడ్డులో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు



## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట నవంబర్ 5 మేజర్ న్యూస్ :** పట్టణంలోని చెరువు బజార్ రోడ్డులో ఏర్పాటు చేయబోయే ఫుడ్ కోర్ట్ (ఈట్ స్ట్రీట్) స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తో కలిసి బుధవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు.ఈ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వల్ల పట్ట ణంలోని చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు (స్ట్రీట్ వెండర్లు) కు వ్యాపారా భివృద్ధికి గొప్ప అవకాశాలు లభిస్తాయని, అలాగే మెప్మా సహకారంతో వీరు రుణాలు పొందడానికి అర్హత కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఫుడ్ కోర్ట్ స్థాపన ద్వారా ఆ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా పట్టణంలో కొత్త వ్యాపా రావకాశాలు, ఉద్యమిత్వం పెరుగుతుందని, పట్టణం అం దంగా, వెలుగొందేలా మారుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగపు రం మాట్లాడుతూ ఎమ్మెల్యే తాతయ్య మార్గదర్శకత్వంలో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయి. ఫుడ్ కోర్ట్ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు, మహిళలకు కొత్త వ్యాపార అవకాశాలు అందుతాయి" అని అన్నారు. అనంతరం మెప్మా పీడీ పి. మురళీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మెప్మా తరఫున వీధి వ్యాపారులకు రుణాలు, శిక్షణ, అవసరమైన సహకారం అంది స్తాం. పట్టణంలోని ప్రతి వ్యాపారి ఆర్థికంగా ఎదగడమే మా లక్ష్యం" అని తెలి పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, గింజుపల్లి కృష్ణ, మెప్మా టౌన్ ప్రెసిడెంట్ నసీమూన్, మెప్మా సీఎంలో ఆర్పిలు, ఇతర ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొన్నారు.





## సత్యనారాయణకు మాతృవియోగం

### నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, పెద పారుపూడి మండలం యలమర్రు గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ సూర పనేని వెంకట సత్యనారాయణ మాతృమూర్తి రాజ్యలక్ష్మి (80) బుధవారం ఉదయం మృతి చెందారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా రాజ్యలక్ష్మి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా సత్యనారాయణకు, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మసిము క్కు రాంబాబు, అట్లూరి రామబ్రహ్మం, గ్రామపార్టీ అధ్యక్షుడు సుంకర బుచ్చి బాబు, చెరుకూరి రమేష్ చౌదరి, చిలక ఆంజనేయులు, కలపాల కిషోర్, కా టమరాజు, చిలకా ధనరాజు, రాంబాబు,నాగదేసి సునీత, సత్త వాణి, గోగం రామారావు, బుద్దాలు, బాబి, నాగదేసి కళ్యాణి, నాగదేసి జైరాజు, పునుకొల్లు బెనర్జి, చెరుకూరి మల్లికార్జునరావు, కూచిపూడి శ్రీనివాసరావు, అడుసుమిల్లి శ్రీనివాసరావు, పునుకొల్లు రత్న ప్రసాద్, నాగనబోయిన గాంధీ తదితరులు రాజ్యలక్ష్మి మృతదేహానికి నివాళులు అర్పించి తమ సంతాపం ప్రకటించారు.



## పామర్రులో ఆత్మనిర్భర్ భారత్ - స్వయం సమృద్ధి భారత్

**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు మండలంలో "ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ స్వదేశీ నినాదం మన జీవన విధానం" కార్యక్రమం బుధవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్వదేశీ వస్తువుల్ని భారతీయులందరూ వాడాలని విదేశీ మారక ద్రవ్యా న్ని మన దేశానికి సమకూర్చాలని, విదేశీ వస్తువులను బహిష్కరించాలని, స్వదే శీ ఆదరణ పెరగాలని పేర్కొన్నారు. అనంతరం మండల పరిధిలోని బల్లిపర్రు గ్రామంలో స్వదేశీ స్టిక్కర్లు, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సందోలు శివరాం ప్రసాద్, ముదునూరు శంకర రావు, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెదపారుపూడి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ వినీల్



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** పెదపారుపూడి పోలీస్ స్టేషన్ లో గుడివాడ డి.ఎస్.పి వి.ధీరజ్ వినీల్ బుధవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన స్టేషన్ రికార్డులను పరిశీలించడంతోపాటు ఎస్సై, సిబ్బందితో స్టేషన్ స్థితిగతుల గూర్చి చర్చించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ కు విచ్చేయడం జరిగిందన్నా రు. ఈ స్టేషన్ ఎస్సై, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ, కేసుల వివరా లను పరిశీలించినట్లు తెలిపారు. మిగతా పోలీస్ స్టేషన్ లలో కంటే ఈ స్టేషన్లో కేసుల నమోదు తక్కువగా ఉంటుందని, ఉన్న కేసుల విషయంలో కూడా సి బ్బంది పనితీరు సక్రమంగా ఉందని పేర్కొన్నారు. కోర్టు కేసులకు సంబంధి చిన కేసులలో కూడా త్వరితగతిన తీర్పులు వెలువడేందుకు అవసరమైన చర్యలను సిబ్బంది సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తన పరిశీలనలో స్టేషన్ పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు సీఐ వి.శుభాకర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో లక్ష్మీపురం శ్రీసోమేశ్వరస్వామి

### శివాలయాల్లో కార్తీక పౌర్ణమి శోభ - భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి కావటంతో శివాలయాలు భక్తులతో కిట కిటలాడుతూ కార్తీక శోభను సంతరించు కున్నాయి. ఇళ్లలో పౌర్ణమి నోములు ఆచ రించుకున్న భక్తులు కుటుంబ సమేతంగా ఉదయం, సాయంత్రం శివాలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. చల్లపల్లిలోని శ్రీఅన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి దేవాల యం, లక్ష్మీపురంలోని శ్రీదుర్గా పార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయం, నడకుదురు శ్రీపృధ్వీశ్వరస్వామి ఆలయం, పాగోలు శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయా లు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకాలు చేసి విశేష అలంకరణలు చేశారు. సాయంత్రం జ్వాలాతోరణం వెలిగించారు. భక్తులు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణ మి దీపాలతో దేవాలయాలు దేదీప్యమానంగా విరాజిల్లాయి.

## తహసీల్దార్ కార్యాలయంలో

# రికార్డులు పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల తహసిల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ దరఖాస్తులపై తీసుకున్న చర్యలను పౌరసరపరాల శాఖ విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.పోతరాజు పరిశీలన చేశారు. బుధవారం ఆయన తహసిల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి అందిన అర్జీల వివరాలను, వాటి పరిష్కారాల పై తీసుకున్న చర్యలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే పట్టాదారు పాసుపుస్తకాల కోసం వచ్చే దరఖాస్తులకు సంబంధించిన రికార్డుల కూడా ఆయన తనిఖీ చేశారు. పి జి ఆర్ ఎస్ ద్వారా, నేరుగా కార్యాలయాలకు వచ్చే దరఖాస్తులపై వెంటనే తగు చర్యలను చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన విఆర్ఓలకు సూచించారు. అంతేకాక ఈ అర్జీలపై చర్యలు తీసుకునే విధానాన్ని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.శ్రీను నాయక్, డిప్యూటీ తహసిల్దార్ కె.ఏసుపాదం, ఆర్ఐ శ్రీనివాస్ లతోపాటు మండలంలోని విఆర్వోలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే కుమార్ రాజా



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమకూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని చోరగుడి నుండి గోపాలకృష్ణాపురం మీదుగా మొవ్వ మండలం గూడపాడు పోవు 3.45 కిలోమీటర్ల రహదారి అభివృద్ధి పనులకు బుధవారం సాయంత్రం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచేందుకు నిధులను కేటాయిస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగానే నాబార్డ్ నుండి 2.05 కోట్ల రూపాయల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ కందిమళ్ల పూర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమనేని బాబురావు, కందిమళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, స్థానిక నాయకులు, పంచాయతీరాజ్ ఎఇ పి.వి.రామారావు గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**పామర్రు మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని బల్లిపర్రు లాకుల వద్ద నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ పర్యావర ణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేడు నాటే ఈ మొక్కలు భావితరాలకు పర్యావరణ పరిరక్షణలో ఎంతగానో దోహదపడతాయి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది, నీటి సంఘాల పాలకవర్గాలను అభినందించారు. అలాగే బలిపర్రు లాకు వద్ద ప్రత్యేకంగా ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, నీటిపారుదల శాఖ సిబ్బంది, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీసీపీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నవంబర్ ఒకటవ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో విశాఖపట్నం లా & ఆర్డర్ డిప్యూటీ పోలీసు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణ కాంత్ పాటిల్‌ని ఎన్.టి.ఆర్. జిల్లా లా & ఆర్డర్ -1 డిప్యూటీ పోలీసు కమిషనర్ గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఈ రోజు కృష్ణ కాంత్ పాటిల్ పోలీసు కమిషనర్ వారి కార్యలయంలోని వారి కార్యాలయాలలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబుని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

## విద్యతోనే సమాజంలో గుర్తింపు గౌరవం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** విద్య ద్వారానే ప్రతి ఒక్కరికి సమాజంలో ఆత్మ గౌరవం, గుర్తింపు పెరుగుతుందని, పేదరికం దేనికీ అడ్డు కాకూడ దని దని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని గోగినేని పాలెం జడ్పీ హైస్కూ పరిధిని 7వ తరగతి చదువుతున్న కుంపటి అక్షయకు పాఠశాలకు వెళ్లడానికి అవసరమైన సైకిల్‌ను అదే గ్రామానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి కుంపటి ప్రవీణ్ బుధవారం సురేష్ బాబు సమక్షంలో అందజేశారు. సురేష్ బాబు మాట్లాడుతూ విద్యలో ప్రతిభ కనబరిస్తే భవిష్యత్ లో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చున్నారు. విద్యార్థులు సామాజిక, ఆర్థిక పరిస్థితులను అధిగమించి విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగేలా ప్రతి ఒక్కరూ చేయుతనివ్వాలని కోరారు. ప్రభుత్వంతో పాటు దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అక్షయ పాఠశాలకు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులను గమనించి సైకిలును అందచేసి తన దాతృత్వ భావాన్ని చూపిన కుంపటి ప్రవీణ్ ను సురేష్ బాబు అభినందించారు. మేడేపల్లి సుబ్బారావు,కుందేటి ఈరాతాను,కె.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, కేవికే ప్రాంగణంలో ఫెర్టిలైజర్, కెమికల్ ట్రావంకోర్ లిమిటెడ్ వారి సౌజన్యంతో మినుము పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ నిర్వహించారు. కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి మాట్లాడుతూ మినుములో మేలైన విత్తన ఎంపిక, విత్తన శుద్ధి, అధిక మోతాదులో రసాయనాలు, భూసారాన్ని పెంచే విధంగా, సేంద్రీయ ఎరువులపై దృష్టి సారించాలని, రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలన్నారు. మినుములో మేలైన సస్యపోషణ శాస్త్రవేత్త డా వెంకటలక్ష్మి సస్యరక్షణ చర్యలు గురించి డా. రేవతి రైతులకు తెలియచేశారు. చర్చా గోష్ఠి కార్యక్రమాన్ని నిర్వహించగా రైతులు అడిగిన సందేహాలను కేవికే శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఫాక్ట్ సిబ్బంది రాఘవేంద్ర, సాంబశివ రావు, కేవికే శాస్త్రవేత్తలు డా. మంజు వాణి, నవీన్, యశ్వంత్ కుమార్, రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను పంట నష్ట రైతుల జాబితా ప్రదర్శన



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం 16 రైతు సేవా కేంద్రాల లో "మొంథా" తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టం రైతుల జాబితా ప్రదర్శించటమైనది. కావున రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే "గ్రీవెన్స్" రూపంలో సంబదిత "గ్రామ వ్యవసాయ సహాయకులు (విఏఏ)" ను సంప్రదించి సరిచేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి లోయ సునీల్ తెలిపారు. కాబట్టి నష్ట పోయిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ తెలిపారు. గుడ్లవల్లేరు పిఏసిఎస్ లో జరిగిన జాబితా ప్రదర్శన కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు యెనిగళ్ళ నాగేశ్వరరావు, టిడిపి పార్టీ అధ్యక్షులు వల్లభనేని రంగబాబు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా నాగేశ్వరరావు, సాయి, విఆర్వో ఎస్.ప్రకాష్, పిఏసిఎస్ కార్యదర్శి గిరి, విఏఏ ప్రసన్న తదితర రైతులు పాల్గొన్నారు.

# శాసనసభకు రాకుండా జీతాలు తీసుకోవడం దొంగతనమే అవుతుంది

### ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్




**గన్నవరం, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** వైసీపీ ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా జీతాలు తీసుకోవడం అంటే దొంగతనం చేసినట్టుగా భావించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అభిప్రాయపడ్డారు. బుధవారం కాణిపాకం వరసిద్ధి వినాయకుడ్ని దర్శించుకున్న ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యేలు 11మందిలో జగన్మోహన్ రెడ్డి మినహా మిగిలిన పదిమంది ఎమ్మెల్యేలు ప్రతినెల జీతాలు తీసుకుంటున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకించిన నేపథ్యంలో జీతాలు తీసుకోవటాన్ని యార్లగడ్డ తప్పుపట్టారు. పనిచేయకుండా జీతాలు తీసుకోవడం ప్రపంచంలో ఎక్కడా లేదని ఎమ్మెల్యేగా గెలిచినవారు అసెంబ్లీ వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సి ఉండగా అసెంబ్లీకి గైర్హాజరవుతూ జీతాలు తీసుకోవడం అంటే ప్రజలను మోసగించడమేనన్నారు. తుఫాను వెళ్ళిపోయిన 11 రోజుల తర్వాత జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లాలో రైతుల పరామర్శ పేరుతో బల ప్రదర్శన చేయటం ఆయనకే చెల్లిందన్నారు. రైతులను పరామర్శించిన ఆయన వారికి ఏ విధంగా సహాయం చేస్తారని సూటిగా ప్రశ్నించారు. తన సొంత నిధులతో రైతులని ఆదుకుంటారా అని నిలదీశారు. తుఫాన్ సమయంలో ప్రభుత్వ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రాణనష్టాన్ని నివారించడం తోపాటు ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించిందని పేర్కొన్నారు. అంతా అయిపోయిన తర్వాత ఇప్పుడు ఈయన తాపీగా భారీ జన సమీకరణతో పరామర్శ యాత్ర చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన బుద్ధిని మార్చుకొని శీతాకాల సమావేశాల్లో అసెంబ్లీకి రావాలని సూచించారు. వైసీపీ హయంలో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ను వైసిపి నాయకులు తిట్టినట్లుగా అసెంబ్లీలో టిడిపి శాసనసభ్యులు వ్యవహరించరని హామీ ఇచ్చారు. చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్ళిన జోగి రమేష్ కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వగా అదే టిడిపి, జనసేన శాసనసభ్యులు చేసి ఉంటే వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని యార్లగడ్డ తెలిపారు. కాణిపాకం ఆలయంలో భక్తులకు ఏర్పాట్లు బాగున్నాయని కితాబిచ్చారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే జగన్ మెహన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కష్టించి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది





**పెడన / గూడూరు మేజర్ న్యూస్ :** రైతును రాజులాగా చూడాలి అనేదే కూటమి ప్రభుత్వా లక్ష్యం అని రైతులు కష్టపడి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈమెకు గూడూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతును రాజును చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు.రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఆయన కోరారు.ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పారు.రైతుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పొందాలని ఎమ్మెల్యే సూచించారు. ధాన్యం మిల్లుకు వెళ్లిన 48 గంటల్లో రైతుల అకౌంట్‌లో డబ్బులు జమవుతాయని తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ఆయన పేర్కొన్నారు. నిర్ణీత సమయానికి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. వైసిపి నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అందుకే రాష్ట్రంలో వారికి 11 సీట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల డీసి చైర్మన్ పోతన లక్ష్మి నరసింహాస్వామి నాయుడు, జనసేన నాయకులు వికృతి శ్రీనివాస్ బాబు( కొరియర్ శ్రీను )మండల తహసీల్దార్ డి. రాజ్యలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి శివ రామకృష్ణ జనసేన మండల అధ్యక్షుడు దాసరి సాయి రాం,బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి కళాశాల బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే





**పామర్రు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రులోని వెనుకబడిన తరగతుల కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహ నిర్వహణకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే వసతి గృహంలో ఉంటున్న కళాశాల విద్యార్థులతో ఆయన మమేకమై వారికి పలు విషయాలపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వారికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి వసతి గృహంలో మధ్యాహ్న భోజనం చేశారు. అక్కడ ఉన్న వసతులు, రికార్డుల నిర్వహణ, భోజనం సదుపాయంలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి సాల్మన్ రాజు, వసతి గృహ సంక్షేమ అధికారి వేముల వీర శివలక్ష్మి, పెదపారుపూడి, మొవ్వ వసతి గృహాల సంక్షేమ అధికారులు వనమా వెంకటేశ్వరరావు, సలగాల శ్రీనివాసరావు, ఆవుల భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మీదాసులతోపాటు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.



## పాములపాడు పిఏసిఎస్‌లో ఎల్.టి రుణాల చెక్కుల అందజేత

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాములపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సభ్యులకు మంజూరు చేసిన రుణం చెక్కులను సంఘ చైర్మన్ స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన నాగదేసి యేసు ప్రేమయ్య దీర్ఘకాలిక రుణానికి దరఖాస్తు చేసుకోగా ఆయనకు మంజూరైన రూ.33.30 లక్షల చెక్కును సంఘం చైర్మన్ కాటూరి నాగ వెంకటకృష్ణ, సంఘ సీఈవో బుధవారం అందజేశారు. తాను దీర్ఘకా లిక రుణానికి దరఖాస్తు చేసిన అనంతరం తన దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన రుణం మంజూరు చేసినందుకు చైర్మన్ వెంకటకృష్ణకు, సంఘ సిబ్బందికి ఏసు ప్రేమయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# దేవాలయాలకు పూర్వవైభవం తెచ్చేందుకు ప్రత్యేక దృష్టి

## ఉంద్రపూడి ఆంజనేయస్వామి దేవాలయ నూతన పాలక కమిటీ ప్రమాణ స్వీకారం

## దేవాలయ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేయండి

## ఎమ్మెల్యే కుమార్ రాజా







**పామర్రు మేజర్ న్యూస్ :** దేవాలయాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. దీనిలో భాగంగానే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పురాతన దేవాలయాల అభివృద్ధికి, అలాగే ఎస్సీ బీసీ ప్రాంతాల్లో నూతన దేవాలయాల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులను కూడా కేటాయించారని తెలిపారు. పామర్రు మండల పరిధిలోని ఉంద్రపూడి – పోలవరం అడ్డరోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ఇప్పటికే ఆరు కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో నూతన దేవాలయాల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఎస్సీ, బీసీ ప్రాంతాల్లో 11 నూతన దేవాలయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి దేవాదాయ శాఖకు పంపినట్లు తెలిపారు. ఈ ఆలయాల నిర్మాణానికి ముందుగా పది లక్షల రూపాయలు నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న దేవాలయాలకు మరమ్మతులు చేపట్టేందుకు కూడా నిధులను కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో దేవాలయాలకు ఎటువంటి నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. ఇటువంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిధులను కేటాయిస్తూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇది కేవలం గౌరవం, అధికారం అని భావించకుండా ఒక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు సమిష్టిగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాలకమండలి చైర్మన్ తో పాటు సభ్యులందరూ కలిసి ఈ దేవాలయ వైభవాన్ని కాపాడటంతో పాటు ఆలయ ప్రాశస్త్యాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా, భక్తుల మనోభావాలకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ముందుగా పాలకవర్గ సభ్యులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ గుడివాడ డివిజన్ ఇన్స్పెక్టర్ వి.సుధాకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సభ్యుల ప్రతిపాదనలతో తాడిశెట్టి వెంకటేశ్వరరావును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. సభ్యులుగా తాడిచెట్టి వెంకటేశ్వరరావు, చిల్లర వీర సాంబశివరావు, యార్లగడ్డ రమేష్ బాబు, ఈడే గంటేశ్వరరావు, దేవరపల్లి పద్మ, కళ్ళేపల్లి అంకమ్మ, వడ్లాది శివరామకృష్ణ, అగ్నిహోత్రం రామాచార్యులు, నల్లూరి నాంచారమ్మ, మట్టా నీరజ, శీలం తిరుపతమ్మ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పివిఎస్వి ప్రసాదరావు, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పార్టీ మండల అధ్యక్షులు గుంపా గంగాధరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మీదాసు, మండపాక శంకరబాబు, కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముదునూరు శివకృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా పులిహోర ప్రసాదం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీయుత కమిషనర్ వారి కార్యాలయం ఉత్తర్వులు ప్రకారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా మచిలీపట్నం, మంగినపూడి బీచ్‌లో శ్రీ అమ్మవారి దేవస్థానం నుండి 300 కేజీలు పులిహోర ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఈరోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రాతః కాలమున శ్రీ అమ్మవార్లకు పంచామృతాభిషేకం అనంతరం 9 గంటల నుండి అమ్మవారి యొక్క సన్నిధిలో రుద్ర సహిత చండీ హవనం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన ముఖ్య అర్చక స్వామి రుద్రపాక శివ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో సిబ్బంది అందరూ సమిష్టిగా కృషిచేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ పాల్గొనినారు.

## పవిత్ర సంగమం ఘాట్‌ను శుభ్రం చేయించిన చైర్మన్



**జి కొండూరు మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా వేలాది గా భక్తులు నదీ స్నానాలు ఆచరించడానికి వస్తారు కనుక వారికి ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని కొండపల్లి పురపాలక చైర్మన్ చిట్టిబాబు తెలిపారు. అకాల వర్షాలు కారణంగా వరదల వల్ల ఘాట్‌లో చెత్తాచెదారం చేరడంతో నదిలో స్నానాలు చేయడానికి ఇబ్బందికరంగా ఉండటంతో చెత్త చెదారాన్ని డోజర్‌తో తొలగించి పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. అనంతరం విటిపిఎస్ ఫైర్ సిబ్బంది ఫైరింజన్లతో ఘాట్‌లో పేరుకుపోయిన మురికిని శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఇక్కడకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశామని చైర్మన్ చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, విటిపిఎస్ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణానదిలో భక్తులు స్నానాలు, దీపారాధన

### ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించిన ఎస్సై సూర్య శ్రీనివాస్

**జగ్గయ్యపేట నవంబర్ 5 మేజర్ న్యూస్ :** మండలంలోని వేదాద్రి, ముక్త్యాల కోటిలింగాలు తిరుమలగిరి గ్రామాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు డిసిపి లక్ష్మీనారాయణ సూచనలతో నందిగామ ఏసిపి పర్యవేక్షణలో జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ జరగకుండా భక్తులకు సౌకర్యాలు, వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. అలాగే తెల్లవారు జామున 2 గంటల నుండి ఘాట్ లో స్థానాల ఆచరించేటప్పుడు ప్రమాదాలు జరగకుండా మైకు ద్వారా నదిలో బోట్ నుండి భక్తులకు సూచనలు తెలియపరిచారు. ఈ సందర్భంగా భక్తులు ఎస్సై సూర్య శ్రీనివాస్ సేవలను పలువురు అభినందించారు.

## శ్రీపృధ్వీశ్వరస్వామి దేవస్థానానికి చెన్నయ్ భక్తుల వితరణ

### ఇత్తడి దీపపు కుందులు, పెద్ద గంట బహూకరణ





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం నడకుదురులోని ప్రముఖ ప్రాచీన శైవక్షేత్రం శ్రీపృధ్వీశ్వరస్వామి దేవస్థానానికి చెన్నయ్కి చెందిన భక్తురాలు యార్లగడ్డ విజయకుమారి శివరామ ప్రసాద్ దంపతులు రూ.75వేల విలువ చేసే భారీ కంచు గంట, రెండు ఇత్తడి నిలువెత్తు దీపపు కుందులను బహూకరించారు. కార్తీక పౌర్ణమి కావటంతో బుధవారం ఆలయంలో అందచేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మామిళ్లపల్లి పృధ్వి కళ్యాణ్ పూజలు చేసి ఆలయంలో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సమగ్ర అభివృద్ధి దాత మండవ రవీంద్ర – రమణకుమారి దంపతులు పాల్గొన్నారు.

## పవిత్ర కృష్ణానది పుష్కర్ ఘట్ వద్ద

## భక్తుల పుణ్య స్నానాలు దీపారాధన





**నాగాయలంక నవంబర్ 5 మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా నాగాయలంక గ్రామములోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద గల కృష్ణ పుష్కర్ ఘాట్ సమీపంలో భక్తుల పుణ్య స్థానాలు చేసి కార్తీక దీపారాధన చేసినారు. అనంతరం నాగాయలంకలో అతి పురాతనమైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో లింగాకారంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించి మాల ధరించిన అయ్యప్ప స్వాములు అయ్యప్ప నామస్మరణలతో పూజా కార్యక్రమాలు చేయూ చూ పూజా కార్యక్రమాలు అత్యంత వైభోగముగా జరిగినవి. వేకువ జామునే నిద్రలేచి మహిళా భక్తులు శివ నామస్మరణతో భక్తి పారవస్యముతో భక్తులు కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గ్రామంలోని గంగా పార్వతీ సమేత నగరేశ్వర స్వామి వారి లింగాకారునికి పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. దివిసీమలో ప్రఖ్యాతిగాంచిన ఘణిపేశ్వరం గ్రామంలో వేంచేసి ఉన్న కనకదుర్గ అమ్మవారి దేవస్థానం వద్ద, గ్రామాలలోని గ్రామదేవతలైన యల్లారమ్మ అంకాలమ్మ విరుగులమ్మ గంగానమ్మ ఆర్పేతమ్మ పేర్లు గల అమ్మవారి దేవస్థానాలలో పూజా కార్యక్రమాలు దీపారాధన చేసి భక్తులు పూజా కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పూజా కార్యక్రమాలు విశేషాలంకారాలు అమ్మవారికి పసుపు కుంకుమ పట్టు వస్త్రాలతో అలంకారము చేసినారు. దీపారాధన గావించి స్వామివారిని అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా ద్రవ్యములతో పుష్పాలంకరణములు చేసి పాలు పండ్లు నైవేద్యమును ప్రసాదముగా స్వామివారికి అమ్మవారికి సమర్పించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదములు అందజేసినారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి విశేష అలంకారాలు చూసి తరించినారు.

# డిప్యూటీ సీఎం పవన్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అవనిగడ్డ నియోజకవర్గ అపరిష్కృత సమస్యలపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ధన్య వాదాలు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థాని క ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ మంగళగిరి క్యాంపు కార్యాలయంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు, నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై డిప్యూటీ సీఎం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రధానంగా నియోజకవర్గంలోని నాగాయలంక, కోడూరు మండలాల్లో ఐదు వేల ఎకరాల్లో పంట ముంపు సమస్య పరిష్కారం కోసం కీలకమైన అవుట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ఉన్నత అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ద్వారా ఔట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణానికి తగిన నిధుల సమీకరణకు తాను ఢిల్లీ వెళతానని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి నాబార్డ్ నిధులు రూ.109 కోట్లు ఇప్పటికే మంజూరు కాగా, అలైన్మెంటులో మార్పుల కారణంగా మరో 60 కోట్లు అవసరమవుతాయని తాను వివరించగా, ఆ నిధులను సాస్కి – స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ నిధులు రూ.రెండు వేల కోట్ల నుంచి కేటాయిస్తామని పవన్ కళ్యాణ్ చెప్పారని, నిర్ణీత కాల వ్యవధిలో ఏటిమొగ – ఎదురుమొండి హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాగాయలంక మండలం ఎదురుమొండి – గొల్లమంద రోడ్డు, ఎదురుమొండి – నాచుగుంట రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు త్వరితగతిన లభించేందుకు అనుగుణంగా అటవీ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కృష్ణా సాగర సంగమ అభివృద్ధికి సమగ్ర నివేదిక తయారు చేయాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుఫాను ధాటికి దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికి తాను నిధులు కోరగా, మంజూరు చేస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తుఫాను అనంతరం పంట నష్టం అంచనాలు చేపట్టిన అధికారులు రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరించి రైతులకు న్యాయం జరిగేలా అంచనాలు రూపొందించాలని ఆదేశించినట్లు తెలిపారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అవనిగడ్డ నియోజకవర్గం కోసం నిర్వహించిన ఈ ఉన్నత స్థాయి సమావేశం ద్వారా నియోజకవర్గంలోని చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం కలిగిందని ఎమ్మెల్యే అన్నారు. రెండు గంటల పాటు సమీక్ష జరపటంతో పాటు, అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం సంతోషదాయకం అన్నారు. తుఫాన్ ప్రభావాన్ని వచ్చి చూసి వెళ్ళటమే కాకుండా, ప్రతి సమస్యను పరిష్కరించాలనే తపన వారిలో ఉందని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు.



## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్

**జగ్గయ్యపేట నవంబర్ 5 మేజర్ న్యూస్ :** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చిల్లకల్లు ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు బ్రహ్మం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో కార్మికులు సర్వీసు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు డ్రైవర్లకు సాధికార సంస్థ ఏర్పాటు చేస్తామని మానిఫెస్టో లో హామీ ఇచ్చిందన్నారు. కానీ 16 నెలలయినా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారీ పెనాల్టీలు విధిస్తున్న జీవో నెంబర్ 21 రద్దు హామీ నెరవేర్చలేదని తెలిపారు. స్త్రీ శక్తి పథకం వల్ల ఆటో కార్మికుల ఆదాయం పడిపోయిందన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జగ్గయ్యపేట మండలం కార్యదర్శి షేక్.గౌస్ మియా, యూనియన్ కార్యదర్శి అబ్రహం, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## స్వగ్రామంలో సేవకు చేయూత

### పాఠశాలకు వాటర్ డిస్పెన్సనర్ బహూకరించిన డాక్టర్ జగదీష్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కీర్తి శేషులు చక్కా నాగేశ్వరరావు జ్ఞాపకార్థం, వారి కుమారులు డాక్టర్ జగదీష్, సాయి మనోజ్ లు వారి మాతృమూర్తి జన్మదినోత్సవం సందర్భంగా, వారి స్వగ్రామం గరాల దిబ్బలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు "వోల్టాస్ వాటర్ డిస్పెన్సనర్" ను మదర్ తెరెసా ట్రస్ట్ ద్వారా డాక్టర్ కుటుంబం అందించారు. బుధవారం గరాలదిబ్బ మాజీ సర్పంచ్ బొడ్డు బాలకోటేశ్వర రావు ద్వారా వాటర్ డిస్పెన్సనర్ ప్రారంభించి పరిశుభ్రమైన, స్వచ్ఛమైన తాగు నీరు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అందించినందుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలి పారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బాలబాలికలు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, డాక్టర్ జగదీష్ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలిపారు. డాక్టర్ జగదీష్ కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు.

## అభయాంజనేయస్వామి హుండీ లెక్కింపు



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** స్థానిక అభయాంజ నేయ స్వామి దేవస్థానంలోని హుండిలను గురువారం లెక్కించారు. 85 రోజులకుగాను హుండిల ఆదాయం రూ. 12,11,710 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి పితాని తాకేశ్వరావు తెలిపారు. అలయా వెనుక భాగంలోని దేవాదాయశాఖ సత్రంలో హుండి లెక్కింపు జరిగింది. అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, అర్చకులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, సేవా బందం, సిబ్బంది పాల్గొన్నారు.



## మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 5 మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, రామచంద్రపురం గ్రామానికి చెందిన నకిరకంటి వీరబాబు కుమారుడు వెంకటేష్ ఎంపికయ్యాడు. వెంకటేష్ వత్సవాయి గ్రామంలోని ఎంజెపి ఏపీ బీసీడబ్ల్యూఆర్ బాయ్స్ హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. ప్రతిభావంతులైన విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాలని ఏపీ అసెంబ్లీ నిర్ణయించగా, ఈ సందర్భంగా బుధవారం జగ్గయ్యపేట పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తన నివాసంలో వెంకటేష్‌ను ఆహ్వానించి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మాక్ అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలను ధైర్యంగా ప్రస్తావించి, ప్రజల పక్షాన వాదించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో సంకా వెంకట్రావు, జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అన్నెపాగ కాంతారావు, న్యాయవాదులు ఆలేటి కిషోర్, మన్నేపల్లి బసవరాజు, ఆనంద్, భరత లక్ష్మీనారాయణ, గింజుపల్లి కృష్ణ, నందమూరి శ్రీనివాసరావు, ములకారపు నవీన్, దొడ్డ హరి, స్కూల్‌హెచ్ఎం, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జిల్లా స్థాయి యోగాసన ఎంపికలు



**గన్నవరం, నవంబర్ 6, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 యోగాసన బాల, బాలికల ఎంపిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి. క్రీడా ప్రాధికార సంస్థ యోగ శిక్షకురాలు శిరీష ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు వివిధ యోగాసనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు కనక భూషణం, జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి జి. రాంబాబు, గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త ధనియాల నాగరాజు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు నాగ మల్లేశ్వరరావు, గీత, టాన్య గిరి, కే.వి. రామారావు, వెంకటేశ్వరరావు, శ్రీదేవి, శాంతి, భాస్కర్, లక్ష్మి, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ డ్రైనేజ్ సమస్యకు ఎస్టీపీకు అధికారుల పరిశీలన



**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో గతంలో శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో డ్రైనేజ్ సమస్య పరిష్కారం కొరకు అవసరమైన నిధులను సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్) ఫండ్స్ ద్వారా సేకరించుటకు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కి ప్రతిపాదనలను అందజేయడం జరిగిందని ఈ నేపథ్యంలో అధికారులు పరిశీలించడానికి వచ్చారని బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు తెలిపారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పట్టణం విచ్చేసి ప్రజాప్రతినిధులు, అధికారులతో 3 ప్రాంతాలలో సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు ఏర్పాటు నిమిత్తం ప్రత్యేక సమావేశం ను గతంలో ఏర్పాటు చేసియున్న నేపథ్యంలో అధికారులు పరిశీలించడానికి వచ్చారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు బుధవారం పట్టణంలో పర్యటించి డ్రైనేజ్ సమస్య పరిష్కారం కొరకు అవసరమైన సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న ప్రభుత్వ స్థలాలను అక్కడ ఉన్న డ్రైనేజ్ పరిస్థితులను పరిశీలించారని పేర్కొన్నారు. త్వరలోనే సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ) లు ఏర్పాటు కు అవసరమైన నిధులు సీఎస్ఆర్ ఫండ్స్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్) హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వారి ద్వారా విడుదలకు అవకాశం ఉందని తెలిపారు.

## బడుగు జీవులకు నూతనవస్త్రాలు పంపిణీ



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని ఏలూరు కాలువ గట్లపై నివశిస్తున్న నిరుపేద కుటుంబాలకు రెవిన్యూ శాఖ నూతనవస్త్రాలను అందజేశారు. మండల తహసీల్దార్ మురళీకృష్ణ, వీ.ఆ.ర్ సునీల్ కుమార్ తమ స్వంత నిధులతో ఏర్పాటు చేసిన నూతన వస్త్రాలను బుధవారం పంపిణీ చేశారు. వలస కార్మికులైన 15 కుటుంబాలలోని సభ్యులందరికీ నూతన వస్త్రాలను అందజేసినట్లు సర్పంచ్ పిల్లా అనిత, తెలుగురైతు నాయకుడు గుడంపనేని ఉమావరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్పర్సన్ కలపాల నాని, టీడీపీ నాయకులు కలపాల రాజాబాబు, అమృతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర, లంక అజయ్, పిల్లా రామారావు, ఈఓ హరికృష్ణ, వీ.ఆర్.ఏ కోటేశ్వరరావు, పంచాయతీ గుమాస్తా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ఆదరణ 3.0తో ఆధునిక పరికరాలు



(మొదటిపేజీ తరువాయి)

అందజేసే అంశంపై వివరాలు సేకరించటం జరిగిందన్నారు. ఏ వృత్తిదారుడు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే విషయమై సర్వే రూపంలో ఒక నివేదిక రూపొందించటం జరిగిందని దానిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అందిస్తామన్నారు.

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

అంతకుముందు 17 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత సమావేశమయ్యారు. ఆదరణ 3.0 అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు చైర్మన్లు, డైరెక్టర్లకు వారి గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కార్పొరేషన్ల పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాల మాదిరిగా కాకుండా వారికి బాధ్యతలు కూడా అప్పజెబుతామన్నారు. 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత చైర్మన్లపైనా, డైరెక్టర్లపైనా ఉందన్నారు. అనంతరం ఆయా కార్పొరేషన్ల వారీగా మంత్రి ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, ఆయా బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖాధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనల్లో మార్పులు అవసరం

**ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమం**

**ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి. లక్ష్మీశ, డి.కె.బాలాజీ**

**ఎన్ హెచ్ 16 తో ఎన్ హెచ్ 65 ను అనుసంధానించండి**

**ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, గద్దె రామ్మోహన్, వర్ల కుమార్ రాజా**



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఎన్ హెచ్ 65ను విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఆరు వరుసలుగా విస్తరించే ప్రతిపాదనల్లో మార్పులు అవసరమని ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి.లక్ష్మీశ, డి. కె.బాలాజీలు అభిప్రాయపడ్డారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో ఎన్ హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనలపై ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజా ప్రతినిధులు, ఎన్ హెచ్ ఎ ఐ, మెట్రో రైల్ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... ఎన్ హెచ్ 65 విస్తరణకు సంబంధించి మెట్రో అధికారులతో కలిసి మూడు ఆకృతులను (డిజైన్లను) సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రస్తుత ఆకృతి (డిజైన్) లో బెంజ్ సర్కిల్ నుంచి చినఓగిరాల వరకు ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించలేదని చెప్పారు. ప్రతిపాదించిన వెహికల్ అండర్ పాస్ (వి యు పి) లు తక్కువగా ఉన్నాయని, వీటిని పెంచే అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ... ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమమన్నారు. విజయవాడ నగర శివారు ప్రాంతాల నుంచి ట్రాఫిక్ పెరుగుతుందని, పోర్ట్ ట్రాఫిక్ కూడా కలిస్తే మరింత రద్దీగా మారుతుందని, కనుక ఎలివేటెడ్ కారిడార్ పై దృష్టి సారించాలన్నారు. జనావాసాలు లేని చోట డ్రైనేజీలు నిర్మించలేదని, దీనివల్ల సమస్యల ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ఓ ఆర్ ఆర్, మెట్రో ప్రాజెక్టులతో ఎన్ హెచ్ 65 విస్తరణను ముడి పెట్ట వద్దన్నారు. ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజాలు.... ఎన్ హెచ్ 65ను ఎన్ హెచ్ 16 తో అనుసంధానించాలని, దీనికై మూడుచోట్ల రహదారులు నిర్మించాలని సూచించారు. వెహికల్ అండర్పాస్ ల ను పెంచాలని, రహదారి పై వీధిదీపాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. కొన్ని అండర్ పాస్ లలో నీరు నిలుస్తోందని దీనిపై ఎన్ హెచ్ ఏఐ అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. అన్ని కూడళ్లలో బెల్ మౌత్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్డీఓ చైతన్య, ఎన్ హెచ్ ఏ ఐ పీడీ విద్యా సాగర్, మెట్రో రైలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి దీప కాంతులతో మెరిసిన వీధులు, ఆలయాలు







**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా దివిసీమ ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. దేవాలయాలు, వీధులు, గృహాలు వేలాది దీపాలతో ప్రకాశించాయి. ప్రతి ఇంటి ముందు వెలిగించిన దీపాలతో వీధులు కాంతుల హారాన్ని ధరించినట్లుగా కనిపించింది. శివాలయాలు, విష్ణు ఆలయాలు, కృష్ణానది ఘాట్ల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. పౌర్ణమి సందర్భంగా స్నానదానం చేసి దీపారాధన చేసిన భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు. మహిళలు దేవాలయాల ఆవరణమంతా దీపాలు వెలిగించి దీపమాలలు కట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రాచీన శివాలయంగా పేరొందిన రాజరాజేశ్వరి సమేత రాజశేఖర్ వారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా దీపోత్సవం తో పాటు జ్వాలా తోరణం వైభవంగా జరిగింది. స్వామివారికి పాలు, తేనె, పంచామృతాలతో అభిషేకం చేసి అలంకార దర్శనం కల్పించారు. శివాలయాల్లో కార్తీక దీపార్చనలు, భజనలు, శివనామ స్మరణలతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి పవన్ కుమార్ నేతృత్వంలో స్వామివారిని అర్ధనారీశ్వరుడిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల పరిధిలోని వేకనూరు, మోదుమూడి, అశ్వరావు పాలెం, పులిగడ్డ దక్షిణ చిరువాలంక గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు బారులు తీరి నిలిచారు.

**దీపోత్సవం సందడి ...** సాయంత్రం సూర్యాస్తమయ సమయానికి గోముఖాలు, కృష్ణానది పరివాహక ప్రాంతాలలో భక్తులు దీపాలను ప్రవాహంలో వదిలారు. వందలాది దీపాలు ఒకేసారి తేలియాడుతూ అద్భుత దృశ్యాన్ని సృష్టించాయి. పిల్లలు, యువతులు దీపాలంకరణలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**పర్యావరణ సందేశం కూడా...** ఈసారి పర్యావరణ హిత దీపాలు, నూనె దీపాలను ఉపయోగించాలని భక్తులకు సూచించగా, చాలామంది అదే పాటించారు. దేవాలయ నిర్వాహకులు కార్తీక దీపోత్సవం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సంకేతమని తెలిపారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, బాల శివ శంకర్ భగవాన్ ఆలయ నిర్వహకురాలు గుడిసేవ విజయలక్ష్మిలు పర్యవేక్షించారు. కార్తీక మాసం ముగింపు దశలో జరిగిన ఈ పౌర్ణమి దీపోత్సవం భక్తి, భాస్కర కాంతుల సమ్మేళనంగా అవనిగడ్డలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.





## కోటి సంతకాల సేకరణలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీదేవి మండల పార్టీ రెంటపల్లి నాగరాజు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం దాములూరు గ్రామంలోమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి జోగి రమేష్ ఆదేశాల ప్రకారం ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం,రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది మన మైలవరం మాజీమంత్రి ఇంచార్జి అయిన జోగి. రమేష్ని ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ అరెస్ట్ చేయడం ఇది కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్య. దీనిని వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు తీవ్రంగా ఖండీస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చెర్మన్ శ్రీదేవి రాంబాబు, ఇబ్రహీంపట్నం మండల వైస్సార్సీపీ అధ్యక్షులు రెంటపల్లి. నాగరాజు, మండల ఇంచార్జి గుంజ్జా. శ్రీను, గ్రామ అధ్యక్షుడు సాంబశివరావు,బీసీ అధ్యక్షులు కుంచెం. జయరాజు ఎంపీటీసీ నాగేశ్వరావు నరసింహరావు, గంగరాజు, నాగులమీరా, పి.నాగేశ్వరావు, దొంత మాల. వెంకటస్వామి, రజావలి, గ్రామ పెద్దలు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నందిగామలో పేదలకు రగ్గులు చీరలు పంపిణీ



**పెడన, మేజర్ న్యూస్:** మంథా తుపాన్ నేపథ్యంలో పేదలను ఆదుకునే కార్యక్రమాలలో భాగంగా మండల పరిధి నందిగామ పంచాయతీలో బుధవారం స్థానికంగా వున్న పేదలకు రగ్గులు చీరలు స్కూల్ పిల్లలకు స్టడీ మెటీరియల్ దావోజిపాలెం గ్రామానికి చెందిన అంకెం మురళీధర్ అంకెం అమలేష్ కుమారి సహకారంతో పేదలకు అందించడం జరిగిందని నందిగామ గ్రామ సర్పంచ్ బొడ్డు చినబాబు తెలిపారు. ఈ మేరకు కీర్తిశేషులు అంకెం వెంకటపతి అంకెం రాజారావు అంకెం రామకోటేశ్వరావు అంకెం వరప్రసాద్ ల జ్ఞాపకార్థం వీటిని అందజేశారు. ఈ కార్యక్రమానికి పెడన ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుట్టి కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలలో మానవత్వం అనేది ఇటువంటి విపత్తులో వచ్చినప్పుడే బయటపడుతుందని ఇటువంటి దాతల సహకారంతో పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినందుకు అంకెం కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కర్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు పామర్తి వెంకటేశ్వరావు అనగాని అంకాలరావు అంకెం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు పై కేసు నమోదు

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పామర్రు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు కైలే అనిల్ కుమార్, మరో ఐదుగురు వైసీపీ నాయకులపై పమిడిముక్కల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి శ్రీను తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా జాతీయ రహదారిపై మండల పరిధిలోని గోపువానిపాలెం అడ్డ రోడ్డు వద్ద పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాక జాతీయ రహదారిపై ట్రాఫిక్ అవరోధం కల్పించినందుకు గాను వారిపై కేసులు కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. పమిడిముక్కల సిఐ వై.చిట్టిబాబు ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశామన్నారు. అనిల్ కుమార్ తో పాటు వైయస్సార్సిపి నాయకులు పోలిమెట్ల వంశీకృష్ణ, బ్రహ్మారెడ్డి, చీలి రాము, కనగాల హరిబాబు, రాజులపాటి గురవయ్య లపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. వారిపై 285,126(2),132,351(2),189(2) రెడ్ విత్ 190 బిఎంఎస్, 8బి ఎన్ హెచ్ ఎ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామన్నారు. డ్రోన్ విజువల్స్ ను పరిశీలించి వాటి ఆధారంగా మరి కొంతమందిపై కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# బ్రాహ్మణులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

**బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**పార్టీలో కష్టపడి పని చేసే వారికి పదవులు వస్తాయి అనడానికి నిదర్శనమే పి. వి. ఫణి కుమార్‌కు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌లో రాష్ట్ర డైరెక్టర్ పదవి దక్కడం**

**రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌లో రాష్ట్ర డైరెక్టర్‌గా పి. వి. ఫణి కుమారు ను నియమించిన ఉత్తర్వుల ను బుధవారం మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రి కొల్లు రవీంద్ర పి. వి ఫణి కుమార్‌కు అందజేయగా, మంత్రి కొల్లు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య) లను పి. వి. ఫణి కుమార్ తో పాటుగా మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచే నాని, మాజీ మున్సిపల్ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, జనసేన నాయకుడు, గడ్డం రాజు, బ్రాహ్మణ సంఘం నాయకులు, డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీ ప్రసూన, న్యాయవాది, సర్వా లలిత కుమారి, వేమూరి పవన్ కుమార్ శర్మ, లొల్ల కుటుంబ శాస్త్రి, తంగిరాల మిధున వ్యాస్, భవిష్య, కాళీపట్నపు రఘు, నిమ్మ గడ్డ శ్రీధర్ తదితరులు గజమాలతో ఘనంగా సత్కరించి, వేద పండితులు వేదమంత్రాలతో మంత్రి కొల్లు రవీంద్రను, టిడిపి రాష్ట్ర నాయకుడు, కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య) లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బ్రాహ్మణులకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అన్నారు. లోక సమస్త సుఖినోభవంతు అంటూ దీవించే బ్రాహ్మణులలో చాలామంది ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటువంటి నిరుపేద బ్రాహ్మణులకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తాము అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం దేవాలయాలలో అర్చకుల జీతాలు పెంచి, ప్రతి దేవాలయంలోనూ అర్చకుడితోపాటు ఒక బ్రాహ్మణుడిని కమిటీలోకి తీసుకోవడం జరిగిందన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు రాష్ట్ర డైరెక్టర్ గా నియమింపబడిన పి. వి. ఫణి కుమార్ రాష్ట్రంలోని బ్రాహ్మణుల సమస్యలు తెలుసుకుని తమ దృష్టికి ఆ సమస్యలను తీసుకువస్తే వెంటనే ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర బ్రాహ్మణ సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం కాబడిన బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు పూర్వవైభవం తీసుకువచ్చి నిరుపేద బ్రాహ్మణులను ఆదుకుంటాము అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, బుచ్చి రాంప్రసాద్‌తో పర్యటించి, రాష్ట్రంలోని బ్రాహ్మణుల సమస్యలను తెలుసుకుని ఆ సమస్యలను మంత్రి కొల్లు రవీంద్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము అన్నారు. బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా గ్రూపు లోన్లు ఇవ్వడం జరుగుతోందని ఈ అవకాశాన్ని బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలోనే బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా గత టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, బుచ్చి రాంప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి ఆ పథకాలు అమలు చేసేలా చేయాలని కోరతాము అన్నారు.తనకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌లో రాష్ట్ర డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రె పాటి గోపీచంద్, కృష్ణాజిల్లాలోని శాసన సభ్యులకు, మచిలీపట్నం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి, బండి రామకృష్ణ, మచిలీపట్నం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, సోడిశెట్టి బాలాజీ రావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు పి. వి. ఫణి కుమార్ తెలిపారు.

# కార్తీక పౌర్ణమి స్నానాల సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు**







**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** భక్తులందరూ ఎంతో పవిత్రంగా ఆచరించే కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి సముద్ర తీరం వద్ద స్నానమాచరించడానికి అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని ప్రజల భద్రత, సౌకర్యం దృష్ట్యా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది.జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఆదేశాల మేరకు అన్ని పాయింట్లు అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయడంతో పాటు, స్నాన ఘాట్ల వద్ద పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ప్రజలకు సూచనలు అందజేస్తూ, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర ప్రత్యక్ష పరిశీలన కొనసాగిస్తున్నారు. ప్రమాదాలు,అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమగ్ర పర్యవేక్షణ చేపట్టారు. ఎవరు నూతనకు వెళ్లకుండా మైక్ ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ గజతగాళ్ల ను ఏర్పాటుచేసి ప్రమాదాలు జరిగి ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లను ఏర్పాటుచేసి కార్లు ద్విచక్ర వాహనాలు కేటాయించిన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకునేలా చర్యలు చేపట్టారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ, ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల యొక్క భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేశారు. రాత్రిపూట లైటింగ్, పోలీస్ పహారా వంటి ఏర్పాట్లు సమగ్రంగా చేయబడ్డాయి.

# దేవాలయాలు, ఘాట్ల వద్ద పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి నేపధ్యంలో అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుండే నదిలో స్నానాలు చేసి పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయాలలో ధర్శనం చేసుకుంటారని ఈ క్రమంలో దేవాలయాలలో, ఘాట్ల వద్ద భద్రత దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాట్లు చేశారు. ఈ నేపధ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిదిలోని మంగళవారం అర్ధరాత్రి నుండే అన్నీ పోలీసు స్టేషన్ల ఏరియాలలోని అన్నీ టెంపుల్స్, ఘాట్స్ వద్ద పోలీసు అధికారులు వారి సిబ్బందితోటి బెల్‌హెల్లర్స్ ద్వారా భక్తులకు సూచనలు అందిస్తూ, రద్దీ ప్రాంతాలను పర్యవేక్షిస్తూ భక్తులు దీపాలు వెలిగిస్తూ, పూజలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించే విధంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బంధోబస్త్ నిర్వహించారు. అవసరమైన ప్రదేశాలలో సి.సి.కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా, డ్రోన్ కెమెరాల ద్వారా భక్తుల రాద్ధీని పర్యవేక్షించి అధికారులు సిబ్బందికి తగు సూచనలు చేస్తూ భక్తులు శాంతియుత వాతావ రణంలో దర్శనాలు పూర్తి చేసుకునేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.





## గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి చేతుల మీదుగా కొత్త హుండాయ్ వెన్యూ ఆవిష్కరణ

**విజయవాడ, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** లక్కీ హ్యుండాయ్‌ను విజయవాడ ప్రసాదంపాడులోని లక్కి హుండాయ్ షోరూంలో కొత్త హుండాయ్ వెన్యూను ఘనంగా ఆవిష్కరించారు. భారత చెస్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తాజా మోడల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్కీ హ్యుందాయ్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ సందీప్ ఉస్మాన్ మాట్లాడుతూ:“ఆల్–న్యూ హుండాయ్ వెన్యూ భద్రత, టెక్నాలజీ, సౌకర్యాల విషయంలో కొత్త ప్రమాణాలను స్థాపించింది. వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేసిన ఈ మోడల్‌ను విజయవాడ కస్టమర్లకు అందించడం మా గర్వకారణం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పవర్‌లిఫ్టర్ & వెయిట్‌లిఫ్టర్ మిస్ సాదియా అల్మాస్ షేక్, ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్‌మీరా ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో లక్కీ హ్యుందాయ్ జనరల్ మేనేజర్ మిస్టర్ రోహిణీ కుమార్, సేల్స్ హెడ్ మిస్టర్ శ్రీను బాబు, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సీనియర్ మేనేజర్ మిస్టర్ డీ. ధీరజ్ స్వరూప్, ఇన్‌స్టిట్యూషనల్ హెడ్ మిస్టర్ అఖద్ ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999